## ఎంపీ విజయసాయిరెడ్డి నా భార్యను లోబర్చుకున్నాడు

అమరావతి,డిసెంబర్ 17 : వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అక్రమాలను బయటపెట్టి.. పోరాడుతున్నందుకు తనను బదిలీ చేయించారని, తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని శాంతి భర్త మదన్ మోహన్ ఆరోపించారు. విజయసాయికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి వాస్తవాలు నిగ్గుతేల్చాలని మంత్రి నారా లోకేష్‌కు కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ విజ్ఞప్తి చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. ఉండవల్లి నివాసంలో నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేష్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేస్తున్నానని, ఎంపీ విజయసాయి రెడ్డి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :256 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 18-12-2024 | పేజీలు:4 వెల: 2.00


## మన ఊరు..మన బడిపై శాసన మండలిలో ప్రస్తావన



హైదరాబాద్, డిసెంబర్ 17: గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. మన ఊరు మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని, ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని, స్లాబ్ వేశారు. గోడలు, కిటికీలు లేవు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందని అన్నారు. కాబట్టి మీరు మన ఊరు మన బడి పథకం కింద నిర్మించిన భవనాల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. అంతేకాకుండా మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు చెట్ల కింద కూర్చొనే పరిస్థితి వచ్చిందని, ఎందుకంటే చాలా చోట్ల భవనాలు సగం నిర్మాణాల వద్దే ఆగిపోయాయని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీటిని పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీసుకెళ్లారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

హైదరాబాద్,డిసెంబర్ 17: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతు న్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్



ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం..అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

## లోక్ సభలో జమిలీ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం..

న్యూఢిల్లీ : దేశంలో ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లుల్ని కేంద్రం ఇవాళ పార్లమెంట్ లో ప్రవేశపెట్టింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఇవాళ జమిలి ఎన్నికలకు సంబంధంచిన రాజ్యాంగ సవరణ బిల్లుల్ని లోక్ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఆయన మాట్లాడుతూ, “జమిలి ఎన్నికల నిర్వహణ అంశం కొత్తది కాదు. 1983 నుంచి ఈ తరహా ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ఉంది. దీనివల్ల రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ఇది వ్యతిరేకం కాదు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం కాదు. స్వీడన్, జర్మనీ వంటి దేశాల్లోనూ జమిలి ఎన్నికలు జరుగుతున్నాయి. రాజకీయ కోణంలోనే ప్రతిపక్షాలు ఆలోచిస్తున్నాయి అని అన్నారు. పార్లమెంట్ లో ‘ఒక దేశం, ఒక ఎన్నికల బిల్లు భారత ప్రజాస్వామ్యం ఎన్నికల చైతన్యంతో వృద్ధి చెందుతుందని, తరచుగా జరిగే ఎన్నికల స్థానంలో మరింత సమర్థవంతమైన వ్యవస్థ తీసుకొస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి చెప్పారు. దీనిపై విపక్ష ఇండియా కూటమి భగ్గుమంది. వెంటనే బిల్లులు వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దీనికి హోం మంత్రి అమిత్ షా సమాధానం ఇస్తూ, ఈ బిల్లును జేపీసీకి పంపడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.. కేబినెట్ సమావేశంలో మోదీ స్వయంగా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని వెల్లడించారు. ఈ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని విపక్షాలు డిమాండ్ చేశాయి.. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, తమిళనాడు నుంచి డీఎంకే ఎంపీ టిఆర్ బాలు దీనిపై ఘాటుగా స్పందించారు. ఈ బిల్లును జెపిసికి పంపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

### డివిజన్ పై ఓటింగ్

%జెపిసికి పంపే విషయంలో డివిజన్ కోసం విపక్షాలు పట్టు బట్టాయి.. దీనికి లోక్ సభ ఓం బిర్లా అంగీకారం తెలిపారు.. ఆ వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ నిర్వహించారు.. జెపిసికి పంపేందుకు అనుకూలంగా 269 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 198 మంది సభ్యులు ఓటు వేశారు.

### విపక్షాల బిల్లుపై ఏమన్నాయంటే

“జమిలి బిల్లు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధం. దీన్ని కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలి” – కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ

“రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఈ బిల్లుతో బిడ్ వేస్తున్నారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారితీస్తాయి” – ఎస్పీ నేత ధర్మేంద్రయాదవ్

“జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే. ఇది ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటిది. ప్రస్తుతం మనకు కావాల్సింది జమిలి ఎన్నికలు కాదు.. ఎన్నికల



సంస్కరణలు. గతంలో ఎన్ఎజేఏసీ (నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్మెంట్స్ కమిషన్) బిల్లును కూడా ఇలాగే చర్చ లేకుండా ఆమోదించుకున్నారు. ఆ తర్వాత మౌలిక స్వరూపానికి ఎన్డీఏసీ విరుద్ధమని సుప్రీంకోర్టు దాన్ని కొట్టేసింది. జమిలి ఎన్నికల చట్టం వస్తే దానికీ అదే పరిస్థితి ఎదురవుతుంది” – టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ

“జమిలి ఎన్నికలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధం. ఇవి అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తాయి. ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తాయి” –మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

“ఇది రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే. జమిలి ఎన్నికల బిల్లును జేపీసీ పంపాలి. లేదా దీన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి” – ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియ సూలే

“ప్రతిపక్షాలకు సంస్కరణలంటే అలర్జీ. అందుకే దీన్ని వ్యతిరేకిస్తోంది. జమిలి బిల్లుకు మేం పూర్తిగా మద్దతిస్తున్నాం” – శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే

### బిల్లుకు టిడిపి మద్దతు

మరోవైపు ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జమిలి ఎన్నికల బిల్లుల్ని బేషరతుగా సమర్థిస్తున్నట్లు లోక్ సభలో ప్రకటించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని, వికసిత్ ఆంధ్ర 2047 ప్రణాళిక తెచ్చారని, సహకార సమాఖ్య వ్యవస్థకు మద్దతునిస్తున్నారని పెమ్మసాని తెలిపారు. 2019 లోక్ సభ ఎన్నికలకే 6 వేల కోట్లు ఖర్చయిందని ఈసీ చెప్పిందన్నారు. లా కమిషన్, నీతి ఆయోగ్ రిపోర్టులు సైతం జమిలి ఎన్నికలతో ప్రయోజనం ఉంటుందని చెప్పాయన్నారు. అన్ని పార్టీలు కలిపి ఎన్నికల కోసం లక్ష కోట్లు ఖర్చుపెడుతున్నాయన్నారు. జమిలి జరిగితే ఖర్చు భారీగా తగ్గుతుందన్నారు.

## వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు..!



హైదరాబాద్,కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి.పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు.

### బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు?

మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.

## ఇళ్లు కూల్చారు సరే...మరీ ఇఎంఐలు ఎవరు కడతారు..?



హైదరాబాద్, డిసెంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్లకు బ్యాంకు నుంచి అప్పులకు ఇఎంఐలు ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కడతాడా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్దిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతుందన్నారు. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతుందని అన్నారు. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## విద్యార్థులు రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి

గుంటూరు జిల్లా,డిసెంబర్ 17 : ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్మును ఒక ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఒక ఆదివాసి కుటుంబం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అవడం ఆవిడ సాధించిన విజయమని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రపతికి శాలువ కప్పి సన్మానించారు. అలాగే తిరుమల శ్రీవారి మెమొంటోను బహుకరించారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి పట్టాలు అందజేశారు. మెరిట్ సాధించిన నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది లేదనడానికి ద్రౌపది ముర్ము జీవితం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. దేశంలో ఏకు కూడా ఇలాంటి భూమి లేదని.. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ అని.. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 960 బెడ్లు ఉన్న ఆసుపత్రి... రూ. 1618 కోట్లు ఖర్చుతో



సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్లుగా ఎదగడానికి టెక్నికల్ నాలెడ్జ్ కూడా ఉండాలని డైరెక్టర్ మధవానంద కర్ అంటున్నారని, ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవకాశం ఉంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందన్నారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వమని సీఎం స్పష్టం చేశారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్‌గా మారిపోయిందని, డీప్ టెక్‌ను మెడికల్‌లో కూడా అమలు చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు అవాస్తవం

హైదరాబాద్, డిసెంబర్ 17 : బీఆర్ఎస్‌పై కావాలనే బురద జల్లుతున్నారని, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్‌కు రూ. 65 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించామని స్పష్టం చేశారు. కానీ భట్టి విక్రమార్క తప్పుడు లెక్కలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1,27,208 కోట్లు అప్పు చేసి కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మా హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్తుల కల్పన చేసింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పులు చేసి కమీషన్ల కోసం పంచుకుతిన్నారు.



ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అసలు తాము అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా భట్టి ఏదేదో మాట్లాడుతున్నారు. తమ హయాంలో వడ్లు కొన్నాం.. రంచన్‌గా పైసలు ఇచ్చాం.

## ప్రైవసీ ప్రమాదంలో ...

సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు కూడా ఎదురవుతాయి. రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విషయాలు వెల్లడించింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్ట్‌తో రోజు రోజుకూ ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరపరుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమ వుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమాచారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు. కంప్యూటర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులూ లక్షల్లో సొమ్ము కోల్పోతున్నారు. సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీలకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృంభణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిప్టో–టోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ప్రమేయం ఉందంటూ భాగ్యనగరంలో ఒక కుటుంబాన్ని బెదిరించిన సైబరాసురులు రూ.5.66 కోట్లు దోచేశారు. డిజిటల్ దొంగల చేతివాటానికి రాబోయే ఏడాదిలో భారతీయులు రూ.1.2 లక్షల కోట్లకు పైగా కోల్పోయే ప్రమాదముందని సైబర్ నేరాల సమన్వయ కేంద్రం అంచనా వేస్తోంది. 2033 నాటికి ఇండియా ఏటా లక్ష కోట్ల వరకు సైబర్ దాడుల పాలబడుతుందని, 2047 నాటికి అవి అంతకు 17 రెట్లకు ఎగబాకవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అడ్డుకోవడంలో అలసత్వం వహిస్తే– డిజిటల్ ఇండియాకు అది శరాఘాతమవుతుంది! ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్న సైబర్ నేరగాళ్లను నిరోధించేందుకు దేశీయంగా నాలుగు శాతం కంపెనీలే సన్నద్ధంగా ఉన్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్రమార్కులకు ఇదే అయాచిత వరమవుతోంది. వారిపట్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టాలంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విషమిస్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే ఐదేళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండోలను సిద్ధం చేయాలని సంకల్పించింది. దాంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరకట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవుతున్నారు. మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తున్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.

## ఎందుకంత డిమాండ్..?

హైదరాబాద్,తెలంగాణ బియ్యానికి డిమాండ్ పెరుగుతోంది. దేశంలోని 11 రాష్ట్రాలతో పాటు.. విదేశాల నుంచి కూడా తెలంగాణ బియ్యం కావాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి. ఫిలిప్పీన్స్ నుంచి బియ్యం కావాలంటూ తెలంగాణ పౌర సరఫరాల శాఖకు రిక్వెస్టులు అందాయి. ఇప్పటికే ఆ దేశ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు కూడా జరుపుతోంది. అయితే ఫిలిప్పీన్స్ దొడ్డు రకం బియ్యం కావాలని కోరుతోంది. నిజానికి ఆ దేశం ఇప్పటికే లక్ష టన్నుల బియ్యం తీసుకుంటుంది కూడా. మరో తొమ్మిది లక్షల టన్నుల వరకు కావాలని కోరుతోంది ఫిలిప్పీన్స్. అయితే ఇందులో బియ్యం రూపంలో కొంచెం.. ధాన్యం రూపంలో కొంచెం.. ఇవ్వాలని కోరుతోంది ఫిలిప్పీన్స్.సాధారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించే కస్టమ్ మిల్లింగ్ రైస్‌లో 25 శాతం వరకు నూకలకు అనుమతి ఉంటుంది. ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ ఇదే విధానంలో బియ్యాన్ని అందజేస్తారు. అయితే ఫిలిప్పీన్స్ సర్కారు మాత్రం ఈ నిష్పత్తికి అంగీకకరించలేదు. తమ దేశానికి పంపించే బియ్యంలో 50 శాతం వరకు నూకలు ఉన్నా పర్వాలేదని చెప్పినట్టు తెలుస్తోంది.నిజానిక ధాన్యం సేకరణ ప్రక్రియలో ఖరీఫ్ సీజన్ నుంచి బ్యాంకు గ్యారంటీ వంటి నిబంధనలను ప్రభుత్వం విధించింది. దాంతో కొందరు మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్‌కు దూరంగా ఉంటామని తెలిపారు. మరికొందరు తాము తీసుకున్న వడ్లను బియ్యంగా ఇచ్చేందుకు ఏడాది, రెండేళ్ల వరకు టైమ్ తీసుకుంటున్నారు. ఈ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి ఇచ్చి, వాటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసిన తర్వాతే పౌరసరఫరాల శాఖకు డబ్బులు అందుతున్నాయి. మరోవైపు రైతుల నుంచి ధాన్యం సేకరణకు బ్యాంకుల నుంచి ఏటా వేల కోట్ల అప్పులు చేస్తోంది. మిల్లర్లు ఆలస్యం చేస్తుండటంతో వందల కోట్ల వడ్డీని అదనంగా భరించాల్సి వస్తోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.బియ్యాన్ని ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తే అదనపు వడ్డీల భారం ఉండబోదంటున్నారు అధికారులు. దీనికి తగ్గట్టుగానే డబ్బులను 60 రోజుల్లోనే చెల్లించేలా ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం కుదుర్చుకోబోతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే మిల్లర్ల బెదిరింపులకు చెక్ పడినట్టే. ఇక దేశవ్యాప్తంగా కూడా తెలంగాణ బియ్యానికి డిమాండ్ పెరుగుతోంది. 11 రాష్ట్రాలు తెలంగాణ బియ్యంపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ మధ్య కాలంలో బియ్యం నాణ్యత పెరిగిందని.. అందుకే దేశవ్యాప్తంగా డిమాండ్ కూడా పెరిగిందంటున్నారు నిపుణులు.

### జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

హైదరాబాద్, తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్–1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది.

# అంబటికి జగన్ షాక్.. సత్తెనపల్లిలో వైసీపీకి కొత్త ఇంచార్జ్

అమరావతి, మూడున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం.. కానీ గెలిచింది రెండు సార్లే. విషయం ఏదైనా కానీ ప్రత్యర్థులపై విమర్శలు చేయడమే ఆయన పని. వాగ్బాణాలే కాదు..అవసరమైతే స్టెప్పులు కూడా వేయగలరు ఆ మాజీ మంత్రి. వీటన్నింటికీ తోడు ఆ పార్టీ అధినేతకి నమ్మిన బంటు. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత కూడా జిల్లా మార్చి మరీ.. వేరే జిల్లాకి ఇంచార్జ్ చేశారు పార్టీ చీఫ్. కానీ సీటు విషయంలో మాత్రం మళ్లీ అక్కడ నో ఛాన్స్ అని ఎందుకు అంటున్నారు ? ఈసారి అసలు సీటు అయినా ఇచ్చే ఛాన్స్ ఉందా ? ఇస్తే ఎక్కడ అవకాశం ఇస్తారు ? ఇంతకీ ఎవరా నేత ? ఆ నియోజకవర్గం ఏంటో..

**మాజీ సీఎం జగన్ కి నమ్మిన బంటుగా అంబటి రాంబాబు**

మాజీ మంత్రి, వైసీపీ కీలక నేతల్లో ఒకరు అంబటి రాంబాబు. వన్ ఆఫ్ ది వాయిస్ ఆఫ్ వైసీపీగా ఆయన పేరు పొందారు. అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కళ్యాణ్‌లతో పాటు విపక్ష నేతల్ని తిట్టడమే పనిగా పెట్టుకొని.. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కి నమ్మిన బంటుగా మారారు. అసెంబ్లీలోనూ, బయటా నాటి విపక్షాలపై ధ్వజమెత్తడమే పనిగా పెట్టుకుని.. వైసీపీ అధికారంలో ఉన్న చివరి రెండేళ్లలో కేబినెట్ బెర్త్ దక్కించుకోగలిగారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా చింత చచ్చినా పులుపు చావదు అన్నట్టు.. ప్రభుత్వాన్ని విమర్శించడమే టార్గెట్ గా పెట్టుకొని.. విషయం ఏదైనా కానీ సర్కారుని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. అయితే ఇప్పుడు అనూహ్యంగా వైసీపీ బాస్ జగన్.. అంబటికి సీటు విషయంలో షాక్ ఇవ్వబోతున్నారనే చర్చ హాట్ టాపిక్ గా మారింది.

**ఎన్నికలకు ముందు అంబటి రెండో అల్లుడు షాకింగ్ కామెంట్స్**

అంబటి రాంబాబు నీచుడు, శవాల మీద పేలాలు ఏరుకునే వ్యక్తి అని, అలాంటి వ్యక్తికి ఓటేయవద్దు.. గత ఎన్నికలకు ముందు అంబటి రాంబాబు రెండో అల్లుడు, డాక్టర్ జి.గౌతమ్ చేసిన కామెంట్స్ ఇవి. ఇవే కాకుండా రెండో సారి సత్తెనపల్లి నుంచి బరిలోకి దిగిన అంబటికి చాలా సవాళ్లే ఎదురయ్యాయి. ఆయనకు టికెట్ ఇస్తే ఓడిస్తామని స్థానికసంస్థల ప్రతినిధులు పలువురు పార్టీకి రాజీనామా చేయడం. పేదలకు వచ్చిన ఎక్స్‌గ్రేషియా చెక్కుల్లో సైతం కమీషన్లకు పాల్పడ్డారనే ఆరోపణలు.. మహిళలను వేధించిన ఫోన్ కాల్స్ లీక్ అవ్వడం వంటి వివాదాలతో నిండా మునిగిపోయారు. ఇవేమీ పట్టించుకోని జగన్ అంబటికి ఛాన్స్ ఇస్తే.. ఎన్నికల్లో ఓటర్లు ఓటమి కట్టబెట్టారు.

**11 సీట్లకే పరిమితం కావడంతో ఆలోచనలో పడ్డ జగన్**


ఇక ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత.. వైసీపీ అధినేతకు అత్యంత సన్నిహితులుగా ఉన్న పలువురు నాయకులు సైతం పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఇప్పటికే రాజీనామాలు, వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కానీ పలువురు నేతలు మాత్రం జగన్ ని నమ్మిన బంటుల్లాగానే ఉంటున్నారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు పలువురు చేసిన ఘన కార్యాలే ఇప్పుడు వారికి చిక్కులు తీసుకురాక తప్పదని పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితం కావడం జగన్ ని ఆలోచనలో పడేస్తుందట. అందుకే తనకు నమ్మిన బంటుగా ఉన్న నేతలకు సైతం ఈసారి హ్యాండ్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. వారిలో అంబటి పేరు కూడా ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

**అంబటి రాంబాబుకు షాక్ ఇస్తున్నారనే ప్రచారం**

ఘోర పరాభవంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన జగన్.. ఉన్న నేతలను అయినా కాపాడుకునేందుకు క్షేత్ర స్థాయి నుంచి ప్రక్షాళన చేపట్టారు. ఈ క్రమంలోనే వైసీపీలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. కొందరికి నియోజకవర్గాలు మారుస్తుంటే.. కొందరు మాత్రం ఏకంగా ఒక జిల్లా నుంచి మరో జిల్లాకే మారుస్తున్నారు. ముఖ్యంగా పలువురు నేతలకు మాత్రం మళ్లీ అదే సీటు కట్టబెట్టే ఆలోచనలో జగన్ లేరని అనుకుంటున్నారు. అందులో భాగంగానే మాజీ సీఎంకి వీర విధేయుడు.. పార్టీలో సీనియర్ అయిన అంబటి రాంబాబుకు కూడా షాక్ ఇస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో.. అంబటి పోటీ చేసి భారీ ఓటమిని చూసిన సత్తెనపల్లి అసెంబ్లీ సీటులోకి.. కొత్త ఇంచార్జిని జగన్ నియమిస్తున్నారని ప్రచారం విస్తృతంగా సాగుతోంది.

**36 ఏళ్ల కెరీర్‌లో 2 సార్లే గెలిచిన అంబటి**

అంబటి రాంబాబు తన 36 ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీలో ఆయన ఎమ్మెల్యేగా



గెలిచింది రెండంటే రెండు సార్లే. 1988లో గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్‌గా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన బీఎల్ చేసిన ఆ లాయర్ .. ఆ మరుసటి ఏడాది అంటే 1989లో గుంటూరు జిల్లా రేపల్లె నుంచి మొట్టమొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 1994, 1999 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అంబటి .. వైఎస్ మరణాంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2014లో సత్తెనపల్లి టికెట్ దక్కించుకున్న ఆయన కోడెల శివప్రసాదరావు చేతిలో ఓడిపోయారు. 2019లో రెండో సారి ఎమ్మెల్యే అయ్యే భాగ్యం ఆయనకు దక్కింది. ఐదేళ్లలో చివరి రెండేళ్ళు మంత్రిగా ఛాన్స్ ఇచ్చారు జగన్. కానీ గత ఎన్నికల్లో ఘోర ఓటమి పాలయ్యారు అంబటి. ప్రస్తుతానికి అంబటి రాంబాబుని గుంటూరు జిల్లా అధ్యక్షులుగా కూడా నియమించారు. ఈ సమీకరణాలతోనే సీటు విషయంలో మాత్రం ససేమేరా అంటున్నారట జగన్.

**సత్తెనపల్లిలో ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి ఛాన్స్**

ఈ పరిస్థితుల్లోనే సత్తెనపల్లి నియోజకవర్గంలో ఈసారి బరిలో ఎవరుండే అవకాశాలు ఉన్నాయనే దానిపైన ఇప్పటికే చర్చ మొదలైంది. సత్తెనపల్లి నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్లు కూడా గమనీయంగానే ఉన్నాయట. అందుకే ఈసారి అక్కడ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతకు ప్రిఫరెన్స్ ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయట. అయితే సత్తెనపల్లిలో టీడీపీ తరపున మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గెలుపొందారు. ఆయన కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో వైసీపీ కూడా అంబటిని మార్చినా కాపులకే మళ్లీ ఇక్కడ ఇంచార్జిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లుగా చెబుతున్నారు.

**ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఛాన్స్ ఉందని టాక్**

ప్రస్తుత పరిస్థితుల్లో మంగళగిరి నుంచి రెండు సార్లు గెలిచి.. 2024లో టికెట్ దక్కించుకోలేకపోయిన జగన్ సన్నిహితుడు అయిన ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఛాన్స్ ఉందని అంటున్నారు. సామాజికవర్గ సమీకరణాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆర్కేకి ఛాన్స్ ఇవ్వొచ్చని చర్చ జరుగుతోంది. ఈ విషయంలోనే జగన్ నియోజకవర్గంలోని ముఖ్య నేతల అభిప్రాయాలను కూడా తీసుకోనున్నట్టు భావిస్తున్నారు. అయితే గత ఎన్నికల్లోనే ఆళ్ల రామకృష్ణారెడ్డిని సత్తెనపల్లి నుంచి బరిలో దించాలని చర్చ నడిచింది. కానీ అంబటి రాంబాబు మాత్రం తనకు మాత్రమే ఆ సీటు ఇవ్వాలని పట్టుబట్టడంతో జగన్ కాదనలేకపోయారని అంటున్నారు.

**నరసరావుపేట ఎంపీ స్థానానికి మోదుగుల ?**

కానీ ఈసారి మాత్రం ఆళ్ల రామకృష్ణారెడ్డికి సత్తెనపల్లి నియోజకవర్గంలో అవకాశం ఇచ్చి నరసరావుపేటలో కూడా ఎంపీ స్థానానికి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి గనక అవకాశం ఇస్తే తప్పకుండా తమకు ఈక్వేషన్స్ కలిసి వస్తాయని అంచనాల్లో వైసీపీ అధిష్టానం ఉందట. అందుకోసం ఇప్పటి నుంచే అంచనాలు వేసుకుంటున్నారట. దీంతో సత్తెనపల్లి బరిలో ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉండే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయని పొలిటికల్ వర్గాల్లో డిస్కషన్ నడుస్తోంది.

**రాజకీయాల్లో ఆర్కే మళ్లీ యాక్టివ్ అవుతారా ?**

ప్రస్తుతానికి మాత్రం రాజకీయాల్లో యాక్టివ్ గా లేని ఆర్కే.. మళ్లీ యాక్టివ్ అయ్యి అవుతారా ? సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందడుగు వేస్తారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు నమ్మిన బంటుగా పేరొందిన అంబటికి జగన్ ఏం న్యాయం చేస్తారు ? ఒకవేళ మళ్లీ ఛాన్స్ ఇస్తే ఎక్కడ ఇస్తారు అని కూడా చర్చ జరుగుతోంది.

# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

తిరుమల,ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్నవాలయాల్లో గోదాదేవి పాశురాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబల్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాససనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాళ్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. భగవంతునికి సేవ చేయడమే ఈ తిరుప్పావై సారాంశం. ఈ వ్రతం ఒకరు చేయడం కంటే అందరినీ కలుపుకుని చేస్తే ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై శాత్తు మొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## భారీ షాక్...

కడప: అధికారం ఎటు ఉంటే.. అటు వైపు ఉండేందుకు ఆసక్తి చూపుతున్న ధోరణి అంతకంతకూ ఎక్కువ అవుతోంది. మిగిలిన చోట ఎలా ఉన్నా ఫర్లేదు కానీ అధినేత సొంత ప్రాంతానికి చెందిన నేతలు వ్యవహరించే తీరు మిగిలిన ప్రాంతాల మీదా ఎక్కువ ప్రభావాన్ని చూపే పరిస్థితి. ఇప్పుడు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు మాజీ ముఖ్యమంత్రి.. వైసీపీ అదినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. కడప కార్పొరేషన్ పరిధిలోని వైసీపీ కార్పొరేటర్లు పలువురు జగన్ కు షాకిచ్చేందుకు సిద్ధమయ్యారు.ఎనిమిది మంది కార్పొరేటర్లు ఈ రోజు (సోమవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పార్టీ మారేందుకు సిద్ధమైన వైనం కడప జిల్లాలోనే కాదు.. ఏపీ రాజకీయాల్లోనూ ఆసక్తికర చర్చగా మారింది. కడప జిల్లా అన్నంతనే.. యావత్ జిల్లా మొత్తం వైఎస్ కుటుంబానికి వీర విధేయులుగా చెబుతారు. ఈ కారణంతోనే ఎన్నికలు ఏదైనా సరే.. జిల్లాకు చెందిన మెజార్టీ స్థానాలు వైఎస్ కుటుంబం ఏ పార్టీని ఫాలో అవుతుందో ఆ పార్టీ ఖాతాలోకి వెళ్లిపోవటం ఖాయం. అలాంటిది జగన్ చేతి నుంచి అధికారం చేజారిన ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీకి చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రెడీ అయిపోయారు.ఈ పరిస్థితుల్లో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి రంగంలోకి దిగారు. పార్టీ మారేందుకు సిద్ధమైన ఎనిమిది మంది కార్పొరేటర్లను బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేసినా ఫలించలేదన్న మాట వినిపిస్తోంది. తాజాగా పార్టీ మారేందుకు సిద్ధమైన కార్పొరేటర్లలో ఒకరు గత ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాకు వరుసకు సోదరుడు కావటం గమనార్హం.అంతేకాదు.. కడప మేయర్ సురేష్ బాబుకు కంచుకోట లాంటి చిన్న చౌక్ లో మెజార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు సిద్ధం కావటం రాజకీయ సంచలనంగా మారింది. ఇప్పటికే పార్టీ మారేందుకు సిద్ధమైన వైసీపీ కార్పొరేటర్లు పలువురు ఆదివారం సాయంత్రమే విజయవాడకు తరలి వెళ్లారు. ఈ డ్యామేజ్ ను కంట్రోల్ చేసేందుకు కడప ఎంపీగా వ్యవహరిస్తున్న అవినాష్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయినట్లుగా చెబుతున్నారు. తాము ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని.. తాము ఏమీ చేయలేమని తేల్చేయటంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి.పవర్ లో ఉన్నప్పుడు తమను పట్టించుకోలేదని.. తాము అడిగిన పనులను చేసేందుకు ఆసక్తి చూపలేదని మండిపడుతున్నారు. దీనికి తోడు ఈ నెల ఏడున కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాధవీ రెడ్డికి వేదికపై కుర్చీ వేకపోవటం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ ఘటన తర్వాత టీడీపీ నేతలు ఈఇష్యూను సీరియస్ గా తీసుకోవటంతో పాటు.. ఎమ్మెల్యే కుర్చీ తొలగించిన వారికి అక్కడ కుర్చీ లేకుండా చేయాలన్న లక్ష్యంగా పని చేసినట్లుగా చెబుతున్నారు.అధికారం చేజారిన తర్వాత ఆచితూచి అన్నట్లుగా వ్యవహరించాల్సిన తీరుకు భిన్నంగా వైసీపీ నేతల తీరు కారణంగా పార్టీకి భారీ నష్టం కలిగేలా పరిణామాలు చోటు చేసుకుంటున్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ అగ్రనాయకుల మీద కార్పొరేటర్లకు ఉన్న అసమ్మతి కలిసి వచ్చిందని చెబుతున్నారు. గడిచిన కొద్దిరోజులుగా సాగిన ఆపరేషన్ చివరకు ఎనిమిది మంది కార్పొరేటర్లు పార్టీ మారేందుకు ఓకే చెప్పటంతో కడప వైసీపీకి భారీ దెబ్బగా అభివర్ణిస్తున్నారు.

# లోక్‌సభ నుంచి అసెంబ్లీ వరకు ఊహించిన ఫలితాలు..!



న్యూఢిల్లీ,సంవత్సరం ముగింపు 2024 ఎ రాజకీయంగా 2024 సంవత్సరాల్లో పార్టీలకు ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చాయి. ఎన్నికల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకోవడం అంత కాదని ఈ ఏడాది జరిగిన పలు ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. లోక్‌సభతో పాటు వివిధ అసెంబ్లీ ఎన్నికల వరకు రాజకీయ విశ్లేషకులు సైతం ఊహించలేని విధంగా ఓటర్లు తమ తీర్పును ఇచ్చారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికలు.. ఓటర్ల తీర్పును ఓసారి గుర్తు చేసుకుందాం..!

**ఎన్డీయేకు షాక్ ఇచ్చిన లోక్‌సభ ఫలితాలు**

ఈ ఏడాది 18వ లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలకు ముందు దేశంలో బీజేపీ వేవ్ ఉందని ఆ పార్టీ నేతలు తెగ ప్రచారం చేశారు. ఈ సారి 400 సీట్ల నినాదంతో బీజేపీ ముందుకెళ్లింది. ఏదైనా రాజకీయ పండితులు సైతం బీజేపీ రికార్డు స్థాయిలో సీట్లు సాధించగలదని.. మోదీ ఆమోదాన్ని ఎన్డీయే సీట్ల సంఖ్య తప్పనిసరిగా 400 మార్క్‌ని దాటుతుందని విశ్వసించారు. అయితే, చూసి అందరూ ఆశ్చర్యపోయారు. బీజేపీ గతంలో వచ్చిన సీట్ల సంఖ్యను సైతం అందుకోలేకపోయింది. కేవలం 240 సీట్లకు మాత్రమే పరిమితమైంది. అయితే, తెలుగుదేశం పార్టీ, జేడీయూ, ఇతర మిత్రపక్షాల సహకారంతో బీజేపీ మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది.

**ఆ విషయంలో విజయం సాధించిన కాంగ్రెస్..**

సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాని మోదీకి తగ్గిందని ప్రతిపక్షాలు ఉన్నాయి. అయితే, లోక్‌సభ ఎన్నికలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మోదీకి ఉన్న పాపులారిటీ చెక్కుచెదరలేదని, ఇప్పటికీ ఆయన దేశంలోనే ప్రజామోదయోగ్యమైన నేత అని బీజేపీ తర్వాత కొట్టిపడేశాయి. అయితే, సార్వత్రిక ఎన్నికల సమయంలో బీజేపీకి భారీ మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రతిపక్ష కూటమి ఆరోపించింది. ఎన్నికల ప్రచారంలో రాజ్యాంగ మార్పుపై భారీగా ప్రచారం చేసి విజయం సాధించింది. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 తొలగింపు, అయోధ్యలో రామమందిరం నిర్మాణం వంటి విప్లవాత్మక నిర్ణయాల తర్వాత బీజేపీ మెజారిటీ సంఖ్యను అందుకోలేకపోయింది. హిందీ బెల్ట్ బీజేపీకి కంచుకోటగా దేశంలోనే ఉంటుంది. అయితే, ఆశ్చర్యకరంగా హిందీ బెల్ట్‌లో ఉన్న అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. యూపీలో బీజేపీ కేవలం 33 సీట్లకే పరిమితమైంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ 80 సీట్లకు 62 సీట్లు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

**మళ్లీ సంకీర్ణ రాజకీయం..**

దేశంలో సంకీర్ణ రాజకీయాలకు సుదీర్ఘ చరిత్రనే ఉన్నది. 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆ తర్వాత ఇక సంకీర్ణ రాజకీయాలు ముగింపు పలికినట్లేనని.. ఓటర్లు ఏ పార్టీకి నిర్ణయాత్మకమైన మెజారిటీ ఇచ్చేందుకు మొగ్గు చూపేందుకు అంతా భావించారు. కానీ, 2024 ఎన్నికల్లో ఓటర్లు మరోసారి స్పష్టమైన మెజారిటీ ఇస్తారని భావించారు. కానీ, ఓ పార్టీకి సంపూర్ణ మెజారిటీ ఇవ్వలేదు. ఈ మళ్లీ సంకీర్ణ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. రెండుసార్లు బీజేపీ సంపూర్ణ మెజారిటీతో అధికారాన్ని కైవసం చేసుకోగా.. ఈ సారి ఎన్డీయేలోని భాగస్వామ్య పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. అదే సమయంలో విపక్షాలు సైతం కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నాన్ని ముమ్మరం చేశాయి.

**ఒడిశాలో నవీన్ పట్నాయక్ 24 ఏళ్ల పాలనకు ముగింపు..**

లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఒడిశా ఎన్నికల ఫలితాలు మాత్రం ఈ సారి ప్రత్యేకంగా నిలిచాయి. నవీన్ పట్నాయక్ హామీని బిజూ జనతాదళ్ పార్టీ 24 ఏళ్ల తర్వాత అధికారాన్ని కోల్పోయింది. ఒడిశాలో తొలిసారిగా బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చింది. 147 అసెంబ్లీ స్థానాలున్న ఒడిశాలో 78 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. నవన్ పట్నాయక్ నిషేధానికి బీజేడీ పార్టీ 51 సీట్లకు పరిమితమైంది. ఇక ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. గత అసెంబ్లీ బంపర్ మెజారిటీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ప్రత్యామ్నాయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈసారి మాత్రం తుడిచిపెట్టేసింది. అలాగే, ఈ ఏడాది హర్యానా అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హర్యానాలో గత పదేళ్లుగా అధికారం ఉన్న బీజేపీ వ్యతిరేకత, రైతుల నిరసనల కారణంగా ఓటమి పాలయ్యే అవకాశం లేదని రాజకీయ పండితులు అంచనా వేశారు. కానీ, ఆశ్చర్యకరంగా బీజేపీ ఎన్నికల్లో విజయం సాధించింది. నాయబ్ సింగ్ సాయినీ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు.

**మహారాష్ట్రలో పని చేసిన 'ఏక్ హై తో సేఫ్ హై' మంత్రం..**

నవంబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దు

న్యూఢిల్లీ, వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని

# కేటీఆర్ మీద ఏసీబీ...రూట్ అటేనా ?



హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ఏసీబీ కేసు నమోదు చేసింది. దాంతో ఒక సంచలన రాజకీయ పరిణామానికి తెర లేవనుంది అన్న చర్చ సాగుతోంది. నిజానికి చూస్తే గత కొంతకాలంగా కేటీఆర్ దర్యాప్తు సంస్థల నిఘాలోనే ఉన్నారని ప్రచారంలో ఉంది.ఇపుడు దానికి ఆధారం అన్నట్లుగా కేటీఆర్‌పై వచ్చిన ఫార్ములా ఇ కుంభకోణంపై ఏసీబీ తాజాగా కేసు నమోదు చేసింది. ఏసీబీ ఈ కేసులో అనేక విషయాలు పేర్కొంది. ఏసీబీ నివేదికలో ఉన్న సమాచారం ప్రకారం చూస్తె కనుక 55 కోట్ల ప్రభుత్వ సొమ్మును విదేశీ సంస్థలకు అప్పనంగా ఇచ్చేందుకు గానూ కేటీఆర్ తెలిపిన మౌఖిక అంగీకారం పైన దాని మీద వచ్చిన ఆరోపణలపైన కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిందని అంటునారు.ఇక ఇదే కేసులో ప్రధాన నిందితుడుగా మాజీ ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ కి కేటీఆర్ మౌఖిక ఆదేశాలు జారీ చేశారు అని అంటున్నారు. అందువల్లనే సదరు విదేశీ ఈవెంట్ నిర్వాహకులకు 55 కోట్ల రూపాయల నిధులను బదిలీ చేసినట్లు అధికారికంగానే ఆయన అంగీకరించారు. ఈ క్రమంలోనే ఇప్పుడు కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది.కేటీఆర్‌పై అభియోగాలు మోపేందుకు ఏసీబీని ముందుకు తెచ్చారని ఆ విధంగా చేసేందుకు తెలంగాణ కేబినెట్ చీఫ్ సెక్రటరీని ప్రేరేపించడం తోనే ఇదంతా జరిగింది అని అంటున్నారు. ఇలా ఈ ఈ ఫార్ములా విషయంలో ఏసీబీ కేసు పెట్టడమేంటి అందులో కేటీఆర్ పేరు కూడా ఉండడం సంచలనం రేపుతోంది.ఇక ఈ కేసు వివరాల్లోకి వెళ్తే 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్ లో జరిగిన ఫార్ములా ఇ రేసుల్లో పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి రెండు రోజుల క్రితం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఎసిబికి అనుమతి మంజూరు చేసినట్లు సమాచారంగా ఉంది.దీంతో ఇపుడు కేటీఆర్ ఏసీబీ కేసులోకి వచ్చారు. మరి ఆయనను ఇదే కేసులో అరెస్ట్ చేస్తారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. మా నేతను అరెస్ట్ అయితే తెలంగాణా అగ్ని గుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు ఒక వైపు హెచ్చరికలు చేస్తూంటే అలా ఎందుకు అవుతుంది, అవినీతి చేసిన వారికి శిక్షలు తప్పవని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు. మొత్తానికి ఈ వారంలో ఏదో పెద్ద వ్యవహారమే జరిగేట్టుగా ఉందని సంకేతాలు అయితే ఉన్నాయి.

# జగన్ మీద కోర్టుకు షర్మిల ?



అమరావతి,జగనన్న బాణం అడ్డం తిరిగి చాలా ఏళ్ళు అయింది. ఎదురు తిరిగి అధికారం కూడా దింపేసింది. ఆరు నెలల విపక్షంలో కూడా వైసీపీని టార్గెట్ చేస్తూనే ఉంది. ఏపీసీసీ చీఫ్ హోదాలో షర్మిల నుంచి దూసుకొస్తున్న బాణాలు నేరుగా వైసీపీ మీదకే వస్తున్నాయి.తన సొంత అన్న జగన్ విషయంలో షర్మిల రాజకీయంగా తేల్చుకోవాల్సిన లెక్కలకూ ఆయనతో వ్యక్తిగతంగా ఉన్న ఆస్తుల వివాదాలకూ మంచి కనెక్షన్ ఉంది. జగన్ ని రాజకీయంగా ఎంత ఇరికిస్తే అంత ఆయన తగ్గుతారని అపుడు తాను వ్యక్తిగతంగానూ రాజకీయంగానూ జయించవచ్చు అన్నది షర్మిల మార్క్ వ్యూహం.అందుకే ఆమె ఎందరు చెప్పినా ఎక్కడా తగ్గడం లేదు. జగన్ నే అజెండాగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. జగన్ ని ఏదో విధంగా బదనాం చేయాలని చూస్తున్నారు. ఆమెకు ఇపుడు చేతికి అంది వచ్చిన అస్త్రం అదానీ కేసు. అందులో జగన్ పేరు ఉందని వార్తలు రావడంతో కొన్నాళ్ల పాటు ఏపీలో రాజకీయంగా కలకలం రేగింది.అయితే అది అంతలోనే చప్పబడిపోయింది కూడా. ఇక ఇదే విషయం మీద పార్లమెంట్ లోనూ విపక్షం రచ్చ చేసినా కథ అలాగే ఉంది. అయితే అదానీ వ్యవహారంలో చంద్రబాబు జగన్ మీద కేసులు పెడతారని షర్మిల ఆశించింది. ఆ విధంగా డిమాండ్ చేసింది. కానీ అనుకున్నది జరగలేదు అని అంటున్నారు.అందుకే ఆమె పదే అదే చంద్రబాబుని ఈ కేసు విషయమై ప్రశ్నిస్తున్నారు. జగన్ కి అదానీ కంపెనీల నుంచి 1750 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చారంటూ పెద్ద ఎత్తున వార్తలు వస్తున్న చంద్రబాబు ఎందుకు ఏపీలో అదానీతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడం లేదు అని షర్మిల లేటెస్ట్ గా ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.కేవలం తనకు ముడుపులు ఇచ్చారన్న కారణంతోనే జగన్ నాడు ఏపీ ప్రజల మీద 1.5 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని మోపారని ఆమె విమర్శించారు. ఈ విషయంలో చంద్రబాబు వెంటనే విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్ విషయంలో వచ్చిన ఆరోపణల నిగ్గు తేల్చాలని కూడా కోరారు.ఒకవేళ చంద్రబాబు అందుకు సిద్ధపడకపోతే మాత్రం తానే కోర్టుకు వెళ్తాను అని ఆమె అల్టిమేట్ గానే ప్రకటించేశారు. ఇక షర్మిల జగన్ మీద ఏకంగా కోర్టుకు వెళ్తాను అంటూ చేసిన ఈ ప్రకటన అయితే రాజకీయంగా చర్చకు తావిస్తోంది.జగన్ సొంత సోదరుడు అయినా ఆమె ఆస్తుల వివాదం మొదలైనప్పటి నుంచి రాజకీయంగా ముందుకు వచ్చారు. అన్న మీదనే పోరాటం సాగిస్తున్నారు. ఇపుడు ఆమె మరింతగా ముందుకు వెళ్ళి జగన్ మీద న్యాయ పోరాటం అని చెబుతున్నారు అంటే ఇపుడు వైసీపీ ఏమి చేస్తుంది అన్నది చూడాలని అంటున్నారు.తన మీద అసత్య కథనాలు ప్రసారం చేశారని రెండు పత్రికల మీద జగన్ పరువు నష్టం దావా వేస్తూ కోర్టుకు వెళ్లారు. మరి ఇదే ముడుపుల భాగోతం మీద షర్మిల కోర్టుకు వెళ్తాను అంటున్నారు. ఇపుడు వైసీపీ ఏమి చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా జగన్ చుట్టూనే తన రాజకీయం తిప్పుకుంటూ వస్తున్న షర్మిల ఇపుడు అల్టిమేట్ దూకుడునే చూపించాలని అనుకుంటున్నారు.

# సేఫ్ జోన్ కోసం కవిత వెతుకులాట



హైదరాబాద్,వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే బీఆర్ఎస్ పార్టీ రెడీ అవుతోందా? నియోజకవర్గాల ఎంపికలో పెద్దాయన నిమగ్నమయ్యారా? పార్టీని నమ్ముకున్న నేతలకు ఇప్పటికే నియోజకవర్గాలు కేటాయించే పనిలో పడ్డారా? ఈసారి లోక్‌సభకు బదులు అసెంబ్లీ నుంచి కవిత బరిలోకి దిగుతున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.ముందస్తు ఎన్నికలు సూచనతో బీఆర్ఎస్ అలర్ట్ అయ్యింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లు-2014 ప్రకారం.. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇంతకీ సీట్లు ఈసారి ఎక్కడ పెరుగుతున్నాయి? జీహెచ్ఎంసీ పరిధిలో పెరుగుతు న్నాయా? లేక మిగతా నియోజకవర్గాల్లో పెరుగుతున్నాయా? ఇదే చర్చ బీఆర్ఎస్ నేతల్లో మొదలైంది.సోమవారం అసెంబ్లీ లాబీల్లో మాట్లాడిన మంత్రులు ఈసారి తెలంగాణలో 34 అసెంబ్లీ సీట్లు పెరుగుతున్నాయని మీడియా చిట్‌చాట్‌లో చెప్పుకొచ్చారు. ఏయే ప్రాంతాల్లో సీట్లు పెరుగుతున్నాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సీట్లు పెరుగుతున్నట్లు ఓ అంచనా.ఎందుకంటే తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు హైదరాబాద్ నగరానికి తరలివస్తున్నారు. దీంతో సిటీ జనాభా పెరుగుతోంది. దీనికితోడు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినవారు ఇక్కడే ఉండడంతో జీహెచ్ఎంసీ పరిధిలో సీట్లు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీట్లు ఎంపిక కేసీఆర్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. మరి కవిత ఎక్కడి నుంచి పోటీ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. లోక్‌సభ బరిలో దిగుతున్నారా? లేక అసెంబ్లీ నుంచి తొలిసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారా? అన్న చర్చ బీఆర్ఎస్‌లో మొదలైపోయింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి బరిలోకి దిగాలని ప్లాన్ చేస్తున్నారట కవిత. అందుకు సంబంధించి తెర వెనుక చకచకా పనులు చేస్తూ వెళ్లిపోతున్నారు. జగిత్యాల నుంచి గతంలో గెలిచిన సంజయ్.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో అక్కడి నుంచే అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు.జగిత్యాల నియోజకవర్గం నుంచి రెండుసార్లు గెలుపొందారు డాక్టర్ సంజయ్. ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావడం, గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారట కవిత. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ జోరు కొనసాగినా, జగిత్యాలలో మాత్రం కారు పట్టు నిలుపుకోవడం వెనుక కవిత ఉందని ఆ పార్టీ లోకల్ కేడర్ బలంగా నమ్ముతోంది.సంజయ్ వెళ్లిన తర్వాత అక్కడ ఆ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్ ఎవరినీ నిలబెట్టలేదు బీఆర్ఎస్. దీంతో కవిత ఆ నియోజకవర్గంపై ఫోకస్ చేసినట్టు కేడర్ మాట. ఆ నియోజకవర్గంలో వరుసగా కార్యక్రమాలు చేపట్టడం ఇదే కారణమని అంటున్నారు.రాజకీయాల్లో కవిత యాక్టివ్ అయిన తర్వాత ర్యాలీ, మీటింగ్ అక్కడే తొలుత పెట్టారు. నాటి తెలంగాణ తల్లి విగ్రహానికి అక్కడే శంకుస్థాపన చేశారామె. మండలిలో ఆ నియోజకవర్గం నుంచే ప్రధానంగా మాట్లాడుతున్నారట. మొత్తానికి అన్నీ పనులు అక్కడి నుంచే మొదలుపెడుతున్నారట కవిత.

# శ్రీశైలంలో ఘనంగా స్వర్ణరథోత్సవం...

శ్రీశైలం,నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ మాడవీధులలో రాజగోపురం, హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది. స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# హైదరాబాద్ రెండో రాజధాని దిశగా అడుగులు పడుతున్నయా?



హైదరాబాద్,ఈమధ్య సుప్రీంకోర్టు ఢిల్లీ నగరాన్ని ఏం చేయబోతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందని,. తాను ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా అనారోగ్యం పాలవుతున్నానని ఇటీవల చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఇంకా కొనసాగించాలా అని సాక్షాత్తు సీనియర్ కాంగ్రెస్ నేత శశి థరూర్ ఈ మధ్య కాలంలో చేసిన వ్యాఖ్యలు ఆలోచింపదగినవి. థరూర్ వ్యాఖ్యలు దేశ రాజధానిపై మరోసారి దేశవ్యాప్త చర్చకు దారితీశాయి..దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా దశాబ్దాలుగా వస్తున్నదే. దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న చర్చ స్వాతంత్యం వచ్చిన తొలినాళ్లలోనే వచ్చింది. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన 'థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్' అనే పుస్తకం 11వ అధ్యాయంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని స్వయంగా ప్రతిపా దించారు. దీనికి అనుకూలంగా కొన్ని బలమైన కారణాలను కూడా చూపారు. మన శత్రు దేశాలైన పాకిస్తాన్, చైనా దేశ సరిహద్దుకు ఢిల్లీ కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉందని. కానీ, హైదరా బాద్ సుదూరంగా ఉండటం దేశ భద్రతాపరంగా, అన్ని వాతావరణ పరిస్థితులకు అనువైన ప్రాంతమని గట్టిగా వాదించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. గతంలో హైదరాబాద్‌లో ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరైన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్‌ను రెండో రాజధానిగా అంబేద్కర్ గుర్తు చేసినప్పుడు కూడా ఈ చర్చ జరిగింది. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఎప్పటికైనా హైదరాబాద్ దేశానికి రెండో రాజధానిగా అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఇదిలావుంటే, గత ఏడాది రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత నుంచి ముఖ్యమంత్రి హోదాలో తీసుకుంటున్న చర్యలన్ని భవిష్యత్తు దృష్ట్యా హైదరాబాద్‌ను మహా విశ్వనగరంగా మార్చే ప్రయత్నంలో తీసుకుంటున్నవే. ఢిల్లీ తరహా పరిస్థితులు తలెత్తకుండా హైదరాబాద్ రెండో రాజధాని ఖచ్చితంగా కావొచ్చనే ముందుచూపుతోనే హైడ్రాలాంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాజకీయ విమర్శకులు ప్రశంసిస్తున్నారు. అలాగే, కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు డీజిల్/ పెట్రోల్ వాహనాలను తరలించి పొల్యూషన్ రహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం వెనక కారణం కూడా ఇదేనని కొందరి వాదన. అలాగే, ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లోని 258 ప్రపంచ నదులలో అత్యంత కాలుష్యంగా మూసీ నది 22వ స్థానంలో ఉన్నట్లు ది ప్రొసీడింగ్స్ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్ లో ప్రచురితమైంది. కనీసం 70 కిలోమీ టర్ల మేర 48 రకాల క్యాన్సర్ కారకాలైన రసాయన అవశేషాలు లభించాయి. ఈ కలుషితమైన నీరు ప్రజల ఆరోగ్యానికి భారీగా హాని చేస్తోందనీ పరిశోధనలు తేల్చాయి. ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వం ఎన్ని విమర్శలు ఎదుర్కొన్నా మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ఉంటామని ప్రకటించ డం, అలాగే ఉన్న నగరంపై మరింత జనసాంద్రత పెరగకుండా ఫోర్త్ సిటీ ఆలోచన కూడా వెనుక కూడా రెండో రాజధాని వ్యూహమే ఉన్నట్లు అనుకోవచ్చేమో! అలాగే, 2019 మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో రెండో రాజధాని ఆలోచనకు మద్దతు ఇచ్చారు. ఇక రెండో రాజధాని ఆలోచన బీజేపీకి ఖచ్చితంగా ఉందని ఆ నాయకుల వ్యవహార శైలి, మాటలు తదితర పరిణామాలతో వెల్లడవుతూ వస్తోంది. రీజనల్ రింగ్ రోడ్డు అనుమతి, విస్తరణ వెనుక బీజేపీ ఆలోచన లేకపోలేదనే అభిప్రాయం విశ్లేషకుల్లో ఉంది. తెలంగాణలో అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీ ఇక్కడ తన బలాన్ని పెంచుకునేందుకు అన్ని అస్త్రశస్త్రాలు ప్రయో గించడానికి పావులు కదుపుతోంది. రెండో రాజధాని పేరుతో హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చితే తెలంగాణ మరోసారి భగ్గుమనే అవకాశం ఉంది. తెలంగాణకు గుండెకాయలాంటి హైదరాబాద్‌ను పూర్తిగా వేరు చేస్తే మాత్రం సమస్యే. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ లాంటి ఒకటి అరా వ్యవస్థలు కేంద్రం చేతిలో ఉంచుకొని, మిగతా పరిపాలన అంతా తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉంచితే సానుకూలత రావచ్చు. హైదరాబాద్ తెలంగాణకు దూరం కాకుండా చేయగలిగితేనే.. రెండో రాజధానికి ప్రజల నుంచి, పార్టీల నుంచి అభ్యంతరాలు రాకపోవచ్చు! ఇక, దేశానికి హైదరాబాద్ రెండో రాజధాని ప్రతిపాదన అంత ఆషామాషీ విషయం కాదు. తెలంగాణ రాష్ట్ర ఆదాయం 50శాతం పైగా కేవలం హైదరాబాద్ నుంచే ఉంది కాబట్టి ఆ ఆదా యం నిస్సంకోచంగా తెలంగాణ కే చెందేలా ఏర్పడాలి. ఇటు తెలంగాణకు రాజధానిగా ఉంటూనే, అటు దేశానికి రెండో రాజధానిగా ఉంటే మంచిదే. రెండో రాజధానితో హైదరాబాద్ నగరమే కా కుండా నగరం చుట్టూ నలువైపులా ఉన్న అనేక ప్రాంతాలు భారీ ఎత్తున లబ్ది పొందే అవకాశాలు ఎక్కువ. అంతేకాదు, రెండో రాజధాని అందుబాటులో ఉండడం తెలంగాణ ప్రజల అభివృద్ధికి మంచి మార్గం కాగలుగుతుంది. ఒకవేళ రెండో రాజధానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటే మాత్రం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలను ఏ మాత్రం విస్మరించకూడదు. రెండో రాజధాని విషయంలో అదే కీలకాంశం అవుతోంది. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధాని చేయాలనే ప్రతిపాదన శ్రీకృష్ణ కమిషన్ ముందుకు వచ్చింది. కానీ, అది పూర్తిగా తిరస్కరించినట్లు నాటి తెలంగాణ జేఏసీ చైర్మన్, ప్రొ. కోదండరాం చెప్పారు. హైదరాబాద్ ని దేశానికి రెండో రాజధా నిగా చేయాలనే ప్రతిపాదనను తాము స్వాగతిస్తామని ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో 2018లో ఇండియా టుడే సదస్సులో కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. కానీ, నేడు అదే పార్టీ హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని బీజేపీ కుట్రలు చేస్తోందని. దాన్ని అడ్డుకునే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని 2024 ఏప్రిల్ 29న కరీంనగర్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ద్వంద్వ వైఖరితో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు ఒక రీతిగా, ప్రతిపక్ష స్థానంలో మరొక రీతిగా వ్యవహరించడం రాజకీయ అవకాశవాదానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలు క్షేమకరం కాదని వారు గుర్తుంచుకోవాలి.

# అటూ ఇటూ కాకుండా పోయిన జోగి రాజకీయం... !



అమరావతి,సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ రాజకీయంగా తప్పుడు దారిలో వెళ్తున్నారా? ఆయన వ్యవహార శైలితో రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్నారా? అంటే.. ఔననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. తన మనసులో ఏముందో ఏమో తెలియదు కానీ.. టీడీపీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ వెళ్తున్నట్టుగా తాను కూడా.. వైసీపీకి గుడ్ బై చెప్పాలని భావించి ఉంటారన్న చర్చ సాగుతోంది.రాజకీయాల్లో మార్పులు సహజమే అయితే... ఆ మార్పు ఆహ్వానించేదిగా ఉండాలి. కానీ, నిన్న మొన్నటి వరకు తిట్టిపోసిన పార్టీలోకి వెళ్తున్నట్టుగా జోగి రమేష్ సంకేతాలు ఇచ్చారు. నేరుగా పోయి.. మంత్రి పార్థ సారథితో కలిసి పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై పెద్ద ఎత్తున టీడీపీ నుంచి నిరసన వ్యక్తమైంది. మంత్రి కొలుసు ఈ విషయంలో సారీ కూడా చెప్పారు. అయితే.. ఈ పరిణామంతో జోగికి టీడీపీ నుంచి ఎలాంటి సానుకూల స్వాగతాలు లభించడం లేదన్న సంకేతాలు వచ్చినట్టు అయింది.ఇక, మరోవైపు.. ఈ విషయంపై వైసీపీ కూడా సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ.. పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి జోగికి ఇప్పటికే స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ.. ప్రత్యర్థిపార్టీతో అంటకాగడంపై జగన్ సీరియస్‌గా ఉన్నారని ఆయన తెలిపారు. దీనిపై వివరణ ఇవ్వకపోతే... పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం కూడా పార్టీలో నేతల మధ్య చర్చ సాగుతోంది. పార్టీ నుంచి సస్పెండ్ చేయడం కూడా ఖాయమన్న సంకేతాలు కూడా వస్తున్నాయి.

ఎందుకిలా జరిగింది.. ?

జోగి విషయంలో జగన్ చాలా సానుకూల నిర్ణయాలే తీసుకున్నారు. బీసీ సామాజిక వర్గంలో దూకుడు నాయకుడిగా ఉన్న ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చారు. అదేవిధంగా పార్టీలో ఆయన కోరుకున్న మైలవరం సీటుకు కూడా తాజాగా పంపించారు. పార్టీలోనూ గుర్తింపు ఇచ్చారు. మరి ఇంత చేసినా.. ఎందుకు జోగి ఇలా చేశారన్నది ప్రశ్న. అగ్రిగోల్డ్ భూముల కేసులో పార్టీ తనను పట్టించుకోలేదన్న అక్కసు ఆయనలో ఉందని తెలుస్తోంది. పార్టీ పరంగా తనకు సాయం అందలేదని.. ఆయన అనుచరులు చెబుతున్నారు. సో.. ఈ క్రమంలోనే జోగి మనసు టీడీపీవైపు మళ్లిందన్న చర్చ సాగుతుండడం గమనార్హం.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com